ఎయిడ్స్ నివారణకు కార్యాచరణ అమలు చేయాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం సిటీ, మే 20: ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు..? స్వచ్ఛంద సంస్థలు ఎన్ని..? వాటి పనితీరు, వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, పూర్తి వివరాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, హైరిస్క్ కలిగిన వర్గాల్లో పెళ్లికి ముందు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. తల్లికి వ్యాధి సోకితే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్‌లు తయారు చేసి గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేయాలని చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ హెల్ప్‌లైన్ 1097 నెంబర్ గురించి ప్రజల్లో ప్రాచుర్యం కల్పించాలన్నారు. ఆసుపత్రుల్లోని రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ తదితర ప్రదేశాల్లో కరపత్రాలను ఉంచాలన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు సైతం నిర్ధారణ పరీక్షలు జరిపించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు అవసరం అయిన మందులను రెగ్యులర్‌గా అందించాలని, బాధితులు వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటిస్తూ మందులు వేసుకోవాలన్నారు. అన్ని సబ్‌సెంటర్స్ వద్ద మందులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ కళావతిబాయి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ పీ వెంకటరమణ, ఏఆర్‌టీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ మోహన్‌రావు, డేటా మేనేజర్ పీ శ్రీకాంత్, ఏపీపీఏ, సీఎస్‌సీ, సీఎల్‌హెచ్‌లు, కౌన్సిలర్స్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

మామిళ్లగూడెం, మే 20 : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కేసులను వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 735 కేసులు నమోదుకావడంతో వాటిలో 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు చార్జిషీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. కేసుల పరిహారానికి బాధితలకు 11.16 కోట్ల మంజూరు చేశామన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్, డీడీ సత్యనారాయణ, విజయలక్ష్మి, సీపీవో శ్రీనివాస్, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఏసీపీలు రహమాన్, రఘు, తిరుపతిరెడ్డి, కమిటీ సభ్యులు వీరభద్రయ్య, దాస్‌మహరాజ్, అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి: డీఈవో

ముదిగొండ: మాట్లాడుతున్న డీఈవో సత్యనారాయణ,బోనకల్లు: మాట్లాడుతున్న ఎంఈవో దామాల పుల్లయ్య, ఎర్రుపాలెం: శిక్షణ ఇస్తున్న రిసోర్సు పర్సన్లు

ముదిగొండ, మే 20: ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలని డీఈవో సామినేని సత్యనారాయణ అన్నారు. ముదిగొండలోని హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణను మంగళవారం పరిశీలించారు. ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఎంతో గౌర వం ఉన్నదని దానిని మరింత పెంచాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్: మాట్లాడుతున్న ఎంఈవో రాజేశ్వరరావు

బోధనలో నైపుణ్యం పెంచుకుంటే మంచి ఫలితాలు

బోనకల్లు, మే 20: బోధనలో నైపుణ్యం పెంచుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఎంఈవో దామాల పుల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. బోధనలో నైపుణ్యాలు పెంచేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా శిక్షణ ఇస్తుందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అమలు చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారినప్పుడే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ఎర్రుపాలెం, మే 20: స్థానిక ఎర్రుపాలెం కసూర్బా పాఠశాలలో ఇన్‌సర్వీస్ శిక్షణ తరగతులను ఎంఈవో మురళీమోహన్‌రావు మంగళవారం ప్రారంభించారు. శిక్షణ తరగతులు రిసోర్సుపర్సన్‌గా నంద్రు వెంకటేశ్వరరావు, బీ.మదన్మోహన్‌రెడ్డి, వీ.నాగరాజు, ఆర్.భారతి, ఎస్‌కే.ఖాజామొహిద్దీన్, ఎం.సుధాకర్, సీ.హెచ్.నరసింహారావు, త్రివేణి, విద్యాబోధనను సులభ పద్ధతులలో విద్యార్థులకు ఎలా నేర్పించాలనే అంశంపై 5రోజుల పా టు ఉపాధ్యాయులకు ఇన్‌సర్వీస్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. 77మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నా రు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్, మే 20: మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌జీటీలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలతో ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో నక్కా రాజేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ జిల్లాలో సత్తుపల్లి మండల విద్యా వ్యవస్థలో అగ్రగామిగా ఉందని, వచ్చే విద్యాసంవత్సరంలో మరింత ఉన్నతంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసి ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించే ప్రయత్నం చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్ మధుసూదనచారి, చెన్నకేశవరెడ్డి, రవీందర్‌రెడ్డి, బాలాజీ, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

మాట్లాడుతున్న పెంట్యాల పుల్లయ్య, నాయకులు

మధిర, మే 20: అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అన్నారు. మంగళవారం చింతకానిలోని జలగబోయిన కృష్ణ ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్శి బాలకృష్ణను కాంగ్రెస్ యూత్ నాయకుడు కంచుమర్తి రామకృష్ణ మద్యం సేవించి ఫోన్ చేసి అసభ్యపదజాలంతో దూషిస్తూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చంపుతానని బెదిరిస్తున్నాడన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, భవిష్యత్ రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి మాట్లాడితే చూస్తూ కుర్చోమని హెచ్చరించారు. సమావేశంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యుడు మంకెన రమేశ్, నాయకులు పూర్ణయ్య, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా పిల్లలకు రక్తదానం

కొణిజర్ల, మే 20: మండలంలోని పల్లిపాడు గ్రామానికి చెందిన తాటిపల్లి రణధీర్‌చౌదరి, ముక్కా భానుప్రకాశ్‌చౌదరి తలసేమియా పిల్లల కోసం వైద్యులు కూరపాటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేశారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద రైతుల ధర్నా

నిరసన చేపట్టిన కేజీపురం రైతులు

వైరాటౌన్, మే 20: ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద వైరా మండల కేజీ సిరిపురం గ్రామ రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంలో భాగంగా గ్రామీణ రైతుల పొలాలకు వెళ్లే లింకు రోడ్లకు బ్రిడ్జిలు ఎత్తు తక్కువగా కట్టడం వలన ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గతంలో అధికారులకు విన్నవించామని, సర్వీస్ రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నిర్మించలేదని, కాంట్రాక్టర్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రోడ్డు కాంట్రాక్ట్ యాజమాన్యం రోడ్డు మేనేజర్ గుత్తి శివశంకర్ ఘటనా స్థలానికి చేరుకొని మే 25 వరకు సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిరిపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఖమ్మం రూరల్, మే 20: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, రూరల్ మండలంలోని తల్లంపాడు, కామంచికల్ గ్రామాలకు చెందిన మృతుల 26 కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన రూ.10వేల చొప్పున రూ.2.60లక్షలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరినాధబాబు మంగళవారం అందజేశారు. తొలుత మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

తిరుమలాయపాలెం: మాట్లాడుతున్న ఏడీఏ సరిత, ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న ఏవో ఉమానగేశ్, కొణిజర్ల: తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి

తిరుమలాయపాలెం, మే 20: నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్టు నమోదు చేస్తామని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత హెచ్చరించారు. మంగళవారం తిరుమలాయపాలెంలో జరిగిన మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. డీలర్లు అధికృత కంపెనీల వద్ద విత్తనాలు కొనుగోలు అన్ని రకాల పత్రాలు పొందాలని సూచించారు. షాపులో నేమ్, స్టాక్, ప్రైజ్ బోర్డులు తప్పని సరిగా రాయాలని, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్‌లో సేల్స్ రాయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామరెడ్డి పాల్గొన్నారు.

అధీకృత డీలర్ల వద్ద విత్తనాలు కొనాలి..

ఖమ్మం రూరల్, మే 20: సాగు రైతులు కేవలం అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఉమానగేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పొన్నెకల్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ కొద్ది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతుందని, రైతుల అప్రమత్తంగా ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం ద్వారా ఏదేని కారణం వల్ల నాసిరకం విత్తనాలు అని తేలితే నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆరెకోడు, పొన్నెకల్ రైతు వేదికలో జరుగుతున్న రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా కస్టర్లకు చెందిన విస్తరణ అధికారులు హిమబిందు, ఆదర్శ్, కావ్య, వంశీ పాల్గొన్నారు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి..

ఎర్రుపాలెం, మే 20: వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని మండల వ్యవసాయ అధికారి బీ.సాయి శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ గల డీలర్స్ వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలన్నారు. పంట కాలం పూర్తయ్యేంత వరకు బిల్లును భద్రపర్చుకోవాలని సూచించారు. గ్రామాల్లో తిరుగుతూ బిల్లులు ఇవ్వకుండా విత్తనాలు విక్రయిస్తున్న వాళ్లని చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. , బీటీ-3 విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మార్కెట్‌లో పేరు పొంది స్థానిక పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోవాలని సూచించారు.

లైసెన్స్ ఉన్న డీలర్స్ వద్దే విత్తనాలు కొనాలి..

కొణిజర్ల, మే 20: రైతులు విత్తనాలను డీలర్స్ వద్ద మాత్రమే కొనాలని మండల వ్యవసాయాధికారి బాలాజీ సూచించారు. మంగళవారం కొణిజర్లలోని కోరమండల్ షాపులో పత్తి విత్తనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు బిల్ తీసుకునేటప్పుడు పత్తి విత్తనాల ప్యాకెట్స్ సంబంధించి వివరాలు సరిగా రాశారా, లాట్‌నెంబర్, తయారీ తేదీ, ముగింపు తేదీ, సంబంధిత ధర సరిగా రాశారా అని పరిశీలించుకోవాలని సూచించారు. పంట కాలం పూర్తయ్యేంత వరకు బిల్లును జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. బిల్ లేకుండా విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తంబళ్ళ సుమలత** D/o. పద్దయ్య, W/o. రావాడి జెస్సీపీటర్, **వయస్సు**: 39సం||లు, **వృత్తి**:గృహిణి, **నివాసం**: ఇ.నెం:8-2, గణేషునిపాడు గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు జిల్లా పరిషత్ ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ - రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో గణేషునిపాడు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సత్యనారాయణపురంలో గల 726 చ||గ|| స్థలములో నిర్మితమైయున్న ఇంటి నెంబరు : 7-38 గా గల రెండు గదుల 247.25 చ||అ||లు ప్లింత్ ఏరియా, **డాక్యుమెంట్ నెం: 1888/2024,** గల ఆర్‌సిసి బిల్డింగ్ మరియు ముందువైపున రేకులతో నిర్మించిన పంపు 34603-00759 నెంబరు గల విద్యుత్ సర్వీస్ యుక్తముగా గల స్థిరాస్తికు హద్దులు మరియు కొలతలు :**తూర్పు:** గంటా జ్ఞానరత్నం గారి స్థలము, ఆస్తి కొలత 81 అడుగులు, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 81 అడుగులు, **ఉత్తరము :** తంబళ్ళ దేవదానం గారి గృహము, ఆస్తి కొలత 80.75 అడుగులు, **దక్షిణము :** గంటా నాగరత్నం గారి స్థలము, ఆస్తి కొలత 80.75 అడుగులు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రమాదకరంగా కల్వర్టు నిర్మాణం

రఘునాథపాలెం, మే 20: మండల పరిధి కేబీ బంజర-మూలగూడెం రోడ్డులో నిర్మాణంలో ఉన్న కల్వర్టుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. కల్వర్టు వైపు రోడ్డును మూసి డైవర్షన్ బోర్డులు పెట్టకపోవడంపై నిత్యం ఆ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు పెదవి విరుస్తున్నారు. రాత్రిళ్లు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని వాపోతున్నారు. కల్వర్టు పూర్తయినా వెంటనే మట్టి పోసి చదును పనులు చేపడితే రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుందని వాపోతున్నారు. కల్వర్టు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డు డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుద్యోగుల కోసమే మెగా జాబ్ మేళా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, మే 20: వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 24న వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో భారీ ఎత్తున జామ్‌మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత

సెల్‌ఫోన్ అప్పగిస్తున్న దృశ్యం

వైరాటౌన్, మే 20: కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాలోతు నరసింహ ఖమ్మం వెళ్లేందుకు వైరా బస్టాండ్‌కు వచ్చారు. బస్సు రాగానే సెల్‌ఫోన్ మరిచిపోయి బస్సు ఎక్కాడు. బస్టాండ్‌లోని సెల్‌ఫోన్ గమనించిన కంట్రోలర్ వెంకన్న, ప్యాసింజర్ గైడ్ కె.నాగేశ్వరరావు ఫోన్‌ను భద్రపరించారు. ఆ ప్రయాణికుడు ఫోన్ పోయిన విషయం గమనించి తిరిగి బస్టాండ్‌కు రాగా అతనికి అప్పగించారు.

ఎస్సీ గురుకులాల్లో కోర్సులను పునరుద్ధరించాలి

సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం అర్బన్, మే 20 : ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కోర్సులను మూసివేస్తూ రాష్ట్ర గురుకులాల సెక్రటరీ తీసుకున్న నిర్ణయం వల్ల దళిత విద్యార్థులు విద్యకు దూరమవుతారని, వెంటనే కోర్సులను పునరుద్ధరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం నగరంలోని జోనల్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం ఎస్సీ బాలికల, బాలుర గృహాల్లో ఇంటర్ విద్య దూరం చేస్తుంటే మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. కోర్సులను పునరుద్ధరించకపోతే విద్యార్థి ప్రజా ఉద్యమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి గురుకులాల సెక్రటరీ దుశ్చర్యలను ఎండగడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, ప్రసాద్, వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.

హోటళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

మధిర, మే 20: పట్టణంలో అన్ని హోటల్స్, బేకరీల్లో మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. హోటళ్లు, షాపులలో ప్లాస్టిక్ అమ్ముతున్నా, వాడుతున్నా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్‌అసిస్టెంట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

మల్లవరంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

మధిర, మే 20: మధిర వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లవరంలో మంగళవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ భరత్ మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటలను వేసుకోవడం, పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రీయ కార్బనం శాతాన్ని పెంచుకోవచ్చొన్నారు. యూరియా మోతాదు తగ్గించి సాగు ఖర్చు తగ్గించడంలో తద్వారా నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వానకాలంలో వరిపంట వేసుకొని యాసంగిలో అపరాలు, నూనె గింజల పంటలు వేసుకోవడం ద్వారా ఎరువులు, నీటిని ఆదా చేసుకోవడం వల్ల సుస్థిర ఆదాయం పొందవచ్చన్నారు. వ్యవసాయ అధికారి కే.సాయిదీక్షిత్ మాట్లాడుతూ విత్తనం కొనుగోలు చేసిన రశీదును భద్రపర్చుకోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఏ.విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారి రఘు, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-336372-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుత్తం శ్రీరామ్ S/o: వెంకటేశ్వరరావు** **వయస్సు**: 22సం||లు, వృత్తి : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం**: ఇం.నెం. 3-8, రామానగరం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయం చుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్, ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, సత్తుపల్లి మండల పరిషత్, రామానగరం గ్రామపంచాయితీ, బేతుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా రామానగరం గ్రామంలో వున్న 363 చ||గ||ల నివేశన స్థలము మరియు అందు నిర్మించియున్న ఇంటి నెం. 3-3/అసెస్మెంట్ నెం. 203, **డాక్యుమెంట్ : 604/2025,** గల ఆర్‌సిసి బిల్డింగ్ వెనుక ముందు రేకుల వసారా, లెట్రిన్ బాత్‌రూమ్, మంచినీటి పంపె, కరంటు సర్వీసు యుక్తముగా గల ఆస్తికి హద్దులు :**తూర్పు:** ఆర్ & బి రోడ్, ఆస్తి కొలత 47 అడుగులు, **దక్షిణము:** కొండా సుబ్బారావు గారి ఇల్లు, ఆస్తి కొలత 69.5అడుగులు, **పడమర:** గిఫ్ట్ పరచిన (పిల్లి శిరోమణి) వారి స్థలము, ఆస్తి కొలత 47అడుగులు, **ఉత్తరము:** గిఫ్ట్ పరిచిన (పల్లి శిరోమణి) వారి స్థలము, ఆస్తి కొలత 69.5 అడుగులు.

ఇట్లు : **గంధ్ర దీనదయాళ్,** అడ్వకేట్ & నోటరీ,
సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సెల్ : 9848578963

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

సత్తుపల్లి: ప్రదర్శనలో కార్మిక సంఘాల నాయకులు

సత్తుపల్లి, మే 20: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని రింగ్‌సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ నాయకులు అమర్లపుడి శరత్, నిమ్మటూరి రామకృష్ణ, కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, బ్యాంకులు, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలను ఇప్పటికే ప్రైవేటీకరణ చేసి దేశ సంపద మొత్తం కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెడుతుందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవికృష్ణ, వెంకటేష్, బాజీ, ఏబు, శ్రీను, రాంబాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

టీయూసీఐ ఆధ్వర్యంలో నిరసన..

తల్లాడ, మే 20: కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను నిరసిస్తూ టీయూసీఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను తల్లాడలో మంగళవారం దహనం చేశారు. పటాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీయూసీఐ ఖమ్మం నాయకుడు ఎస్‌కే.లాల్‌మియా మాట్లాడారు. కార్యక్రమంలో టీయూసీఐ ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, శ్రీను, రమేష్, కిషోర్, దేవదానం, సురేశ్, నర్సింహారావు, బలరాం, సత్యం, రాఘవ, రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన..

ఎర్రుపాలెం, మే 20: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు కార్మిక చట్టాల సవరణను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేస్తే భారత కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారతారన్నారు. కార్యక్రమంలో సగ్గుర్తి సంజీవరావు, ఆశావర్కర్ల నాయకురాలు సుధారాణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ఖమ్మం రూరల్, మే 20: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్త లు, మధ్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనచట్టం ప్రకారంగా నెలకు రూ.26వేలు, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరు తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శనను కార్మికులు నిర్వహించారు. నాయుడుపేట ప్రధాన రహదారి నుంచి జలగంనగర్ ఎంపీడీఓ కార్యాలయం వరకు ప్రదర్శన కొనసాగింది. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమళ్లపల్లి మోహన్‌రావు, సంఘం నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాంబ్రహ్మంగౌడ్, దర్మేందర్, ఉపేందర్, సుబ్బ య్య, ఉమారాణి, లీలావతి, రాధమ్మ, నాగభూషణం, ధనలక్ష్మి పాల్గొన్నారు.

బల్లేపల్లిలో భవన కార్మికుల నిరసన

రఘునాథపాలెం, మే 20 : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా భవన నిర్మాణ కార్మికులు మంగళవారం ఖమ్మం నగరం బల్లేపల్లిలో నిరసన ర్యాలీ చేపట్టారు. బల్లేపల్లి స్టేజీ నుంచి పాండురంగాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల 44 చట్టాలను నాలుగు చట్టాలుగా మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విధానంతో కార్మికులకు వచ్చే బెనిఫిట్స్‌లో కోతలు విధించేందుకే కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వేముల ఉపేందర్, కిషన్‌రావు, రామకృష్ణ, వెంకట్, చంద్రం, శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్సిడీ ధరకే పచ్చిరొట్ట విత్తనాలు


జీలుగు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి, మే 20: సబ్సిడీ ధరకే ప్రభుత్వం రైతులకు కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు విత్తనాలు పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్లపల్లి పీఏసీఎస్ సంఘ కార్యాలయంలో రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 కిలోల జీలుగుల బస్తా రూ.4,275 కాగా ప్రభుత్వం రాయితీపై రూ.2,137కే అందిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శివరాంప్రసాద్, నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కిలారి వెంకటేశ్వరరావు, కంచర్ల రమేశ్, పువ్వాళ్ల ఉమా, బేతినేని బాబు, దొడ్డా సత్యం, ఏవో వై.శ్రీనివాసరావు, ఏఈవోలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై సిబ్బందికి శిక్షణ

తిరుమలాయపాలెం, మే 20: 102, 108 1962 ఆరోగ్య సేవలపై మంగళవారం తిరుమలాయపాలెం సీహెచ్‌సీలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ 108, 102, నియోనేటర్ అంబులెన్స్ సేవల గురించి ఆస్పత్రి సిబ్బందికి శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కృపా ఉషశ్రీ, అంబులెన్స్ సిబ్బంది శ్రీనివాస్, సీతారాం పాల్గొన్నారు.